# సమర్పణ యొక్క శక్తి

ఆషిష్ రాయ్‌చూర్

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| **1.** | పరిచయం | **1** |
| **2.** | సమర్పించుకున్న వ్యక్తి యొక్క గుణలక్షణాలు | **3** |
| **3.** | సమర్పణ కలిగియుండుట వలన కలిగే లాభములు | **5** |
| **4.** | మీరు సమర్పించుకున్నారా ? | **9** |

# 1
# పరిచయం

సమర్పణ ఒక సద్గుణం, నేటి దినాలలో లౌకిక ప్రపంచంలో మరియు సంఘములో రెండింటిలోనూ దీనిని కనుగొనడం కష్టమే. మనలో చాలామంది వీలుగా ఉండే వాటిని చేయుటకు ఇష్టపడతారు. సమర్పణ కల్గిన ప్రజలను కనుగొనుట అంతకంతకూ కష్టమైపోతుంది.

సమర్పించుకొనుట అనగా అర్థమేమిటి? ఓ ఫలానా విషయం పట్ల విశ్వాసముగా మరియు నమ్మకముగా ఉండుటని దీని అర్థం. మనము ఒక భాధ్యతను కలిగియున్నామని అర్ధం. మనమొక విషయాన్ని గూర్చి ఉద్దేశపూర్వకముగా మార్పు చెందని నిర్ణయం తీసుకొని దానికి కట్టుబడియున్నప్పుడే మనము సమర్పణ కలిగియున్నట్లు. సమర్పణ కలిగియుండుట అనగా ఒక విషయం పట్ల మన శ్రద్ధను కనపరచుట.

ఉదాహరణకు, మనము మాట్లాడే మాటలను తీసుకొనండి. 'సమయాన్ని' గూర్చి మనం చేసే వాగ్ధానాల గూర్చి ఆలోచించండి. మిమ్మల్ని ఫలానా సమయానికి కలుస్తానని మాట ఇస్తాము కాని మనం దానిని గూర్చి అంతగా పట్టించుకోము. మనమొక అరగంట ఆలస్యంగా వచ్చి కూడా ఆ ఇదంతా షరా మాములే అని ఆలోచిస్తాం. అయితే ఇది సాధారణంగా మన మాటల యెడల మనం సమర్పణ కలిగిలేమన్న విషయాన్నే కనపరుస్తుంది. మనమొకరిని ఫలానా సమయానికి కలుస్తామని వారికి చెప్పినప్పుడు మనము దానికి తప్పక సమర్పించుకోవాలి. నేను ఈ విషయాన్ని చెప్పుటకు సిగ్గుపడుచున్నాను, కొన్నిసార్లు పాష్టర్లు మరియు దేవుని సేవకులు కూడా సమయాన్ని పాటించేటప్పుడు చాలా అశ్రద్ధగా ఉన్నారు. మీరు దేవుని పరిచారకులైతే, మీ సమర్పణను ప్రత్యక్షపరచగలిగే ఒక ప్రాముఖ్యమైన పరిధి ఏదనగా సమయాన్ని పాటించటం. మీరేదైనా ఒక విషయాన్ని చెప్పినప్పుడు దానిని మనస్కరించండి మరియు దానిని నెరవేర్చుటకు ప్రయాసపడండి.

సమర్పణ కలిగియుండుటను గూర్చి బైబిల్ మనకు బోధించుచున్నది. "ఎవడును ఇద్దరు యజమానులకు దాసుడుగా నుండనేరడు; అతడు ఒకని ద్వేషించి యొకని ప్రేమించును; లేదా యొకని పక్షముగా నుండి యొకని తృణీకరించును. మీరు దేవునికిని సిరికిని దాసులుగా నుండనేరరు" (మత్తయి 6:24). మనం సొత్తుగా సంపాదించుకున్న ఈ స్వభావం గూర్చి యేసు ఇక్కడ కాస్త ఘాటుగా చెప్పాడు.

ఒకదానికొకటి విరుద్ధమైన రెండు సమర్పణలను మనిషి నెరవేర్చలేడు. ఉదాహరణకు, మనం దేవునిని మరియు లోకాన్ని సేవించలేము. మనం ఏదో ఒక దానికే సమర్పించుకొంటాము. లోకానికి మరియు దేవునికి ఇద్దరికీ స్నేహితులుగా ఉండుట అసాధ్యం. "వ్యభిచారిణులారా, యీ లోకస్నేహము దేవునితో వైరమని మీరెరుగరా? కాబట్టి యెవడు ఈ లోకముతో స్నేహము చేయగోరునో వాడు దేవునికి శత్రువగును" (యాకోబు 4:4). మనం దేవునికి లేక ఈ లోకానికి – ఎవరో ఒక్కరికి మాత్రమే స్నేహితులమౌతాము. ద్వంద సమర్పణ అనే మాటే లేదు. మనము ఒక యజమానికే సమర్పించుకోవాలి. ఆయనకు సమర్పించుకొనుటకై యేసు మనల్ని పిలచుచున్నాడు. బలమైన సమర్పణ అనునది క్రీస్తు శరీరము నందు కట్టబడాలి. ఈ పుస్తకం సమర్పణ యొక్క శక్తిని పైకెత్తి చూపిస్తుంది మరియు మీరు చేయు వాటన్నింటిలో సమర్పణ కలిగియుండుటకు మిమ్ము ను ప్రేరేపిస్తుంది.

### సమర్పణ

సమర్పణ అనునది ఒక క్రమశిక్షణ. ఇది మనం తీసికొనే ఒక బహిరంగ నిర్ణయం. ఒకదానకొకటి విరుద్ధమైన రెండు సమర్పణలను ఒక వ్యక్తి కలిగియుండలేడు.

# 2
# సమర్పించుకున్న వ్యక్తి యొక్క గుణ లక్షణాలు

**మనమొక విషయానికి నిజముగా సమర్పించుకున్నామని మనమెలా చెప్పగలం?**

## ఎట్టి వెలనైనా చెల్లించుటకు సంసిద్ధత

ఒక వ్యక్తి దేవుని పిలుపుకు సమర్పించుకొనిన యెడల, ఆ పిలుపును నెరవేర్చుటకు ఎట్టి వెలను చెల్లించుటకైనా అతడు సిద్ధమే. కొంతమంది దేవుని సేవించుటకు ఇష్టపడతారు కాని దేవుడు వారిని చేరుకొనమనిన ఆ స్థలాన్ని చేరుకొనుటకు కష్టించి పనిచేయుటకు ఇష్టపడరు. దేవుడు మీ జీవితం పట్ల ఒక ప్రణాళికను మరియు పిలుపును కలిగియున్నప్పటికీ, కార్యాలు వాటంతటవే జరిగిపోవు. మీరు దేవునితో జతపనివారు, అంటే జతపనివాడు పనిచేయవలసియుంది! దేవుడు తన ఉద్దేశములను మీ జీవితంలో తెరువజేయు ప్రక్రియలో ఆయన మిమ్మల్ని త్యాగము చేయమని అడుగవచ్చు. మీరొకవేళ దేవుని ఉద్దేశములకు నిజముగా సమర్పించుకుంటే, అంతట ఆయన మీ నుండి కోరిన ఎట్టి త్యాగమునైనా చేస్తారు.

కొందరు విశ్వాసులను గూర్చి బైబిల్ ఇలా చెప్పుచున్నది, “వారు గొఱ్ఱెపిల్ల రక్తమును బట్టియు, తామిచ్చిన సాక్ష్యమును బట్టియు వానిని జయించియున్నారు గాని, మరణము వరకు తమ ప్రాణములను ప్రేమించిన వారు కారు” (ప్రకటన 12:11). ఈ ప్రజలు ప్రభువైన యేసుక్రీస్తుకు ఎంతగానో సమర్పించుకున్నవారు, వారి ప్రాణములను విడచిపెట్టుటకు సహితం వారు సిద్ధం. ప్రభువైన యేసుక్రీస్తుకు సమర్పించుకొనిన యెడల మనము చెల్లించలేని గొప్ప వెల ఏదీలేదు, మన యజమానుడు కొరకు ప్రాణములు పెట్టుట కూడా చెల్లించలేని గొప్ప వెలకాదు.

## ఆటంకములన్నిటిని జయించుటకు సంసిద్ధత

సమర్పణ గలిగిన వ్యక్తి, ఆ సమర్పణను నెరవేర్చుటకు ఆటంకములన్నిటిని జయించుటకు సిద్ధంగా ఉంటాడు. అతడంత సులభంగా నిష్క్రమించడు లేక అనుకూలమైన అవకాశాల కోసం వెదకడు. చేయబడిన సమర్పణను నెరవేర్చుటకు ఈ వ్యక్తి చాలా కృతనిశ్చయుడై యుంటాడు. మార్గములో తారసపడే ఆటంకాలను పట్టించుకొనక, సమర్పణను కాపాడుకొనుటకు అతడు ముందుకు కొనసాగుతాడు మరియు అన్నింటిని జయించుటకు అంతము వరకు ప్రయాసపడతాడు. అయితే, నిజముగా సమర్పించుకొనని వ్యక్తి పరిస్థితులు వీలుగా ఉన్నప్పుడు మాత్రమే తాను

వాగ్ధానం చేసిన వాటిని జరిగిస్తాడు. పరిస్థితులు కాస్త కష్టతరంగా మారినప్పుడు, తాను చేసిన వాగ్ధానములను చేయకుండా తప్పించుకొనుటకు అతడు కొన్ని మార్పులు చేస్తాడు.

## సమర్పణపై దృష్టి నిలిపే సామర్థ్యము

ఒక వ్యక్తి సమర్పించుకొన్నప్పుడు, అతడంత సులభముగా దారితొలగిపోక సమర్పణపై దృష్టి కలిగియుంటాడు. కాని దేనికీ సమర్పించుకొనని వ్యక్తి, ఎక్కడ వీలుగా ఉంటుందో అక్కడికి కొట్టుకొనిపోతాడు.

**"వారు మార్గమున వెళ్ళుచుండగా ఒకడు – "నీ వెక్కడికి వెళ్ళినను నీ వెంట వచ్చెదనని ఆయనతో చెప్పెను". అందుకు యేసు – 'నక్కలకు బొరియలును ఆకాశపక్షులకు నివాసములును కలవు గాని మనుష్యకుమారునికి తలవాల్చు కొనుటకైనను స్థలము లేదని అతనితో చెప్పెను'. ఆయన మరియొకనితో – 'నా వెంటరమ్మని' చెప్పెను. అతడు నేను వెళ్లి మొదట నా తండ్రిని పాతిపెట్టి వచ్చుటకు సెలవిమ్మని మనవి చేసెను. అందుకాయన – మృతులు తమ మృతులను పాతిపెట్టుకొననిమ్ము , నీవు వెళ్లి దేవుని రాజ్యమును ప్రకటించుమని వానితో చెప్పెను. మరియొకడు – 'ప్రభువా, నీ వెంట వచ్చెదను గాని నా ఇంటనున్న వారి యొద్ద సెలవు తీసికొని వచ్చుటకు మొదట నాకు సెలవిమ్మని అడుగగా', యేసు – "నాగటి మీద చెయ్యి పెట్టి వెనుక తట్టు చూచు వాడెవడును దేవుని రాజ్యమునకు పాత్రుడు కాడని వానితో చెప్పెను." (లూకా 9.57-62).**

యేసు మనకు చెప్ప ప్రయత్నిస్తున్న సంగతేమనగా, "ప్రభువా నీ వెంట వచ్చెదను" అని సమర్పణతో కూడిన నిర్ణయాన్ని మనం తీసుకొనిన తరువాత మరియొక ఆలోచన ఉండకూడదు. మనము యేసుకై కలిగియున్న సమర్పణ భూసంబంధమైన బాంధవ్య బంధకాలన్నిటి నుండి మనము విడిపింపబడుటకు మరియు ఆయనపై దృష్టి నిలుపుటకు దోహదపడుతుంది. అలాగని, మన కుటుంబాన్ని లేక మన ప్రియులను గూర్చి మరచిపొమ్మని యేసు చెప్పుటలేదు. తెలుపబడిన అంశమేదనగా, సమర్పించుకొనిన వ్యక్తి తన కనుదృష్టి దానిపైనే నిలుపుతూ ఉంటాడు. కుటుంబము యొక్క ముఖ్య బాధ్యతల వలన సహితం అతడెంత మాత్రం దారితొలగిపోడు. ప్రభువైన యేసు క్రీస్తును వెంబడించే పిలుపు నుండి ఇవేవి అతనిని తొలగించలేవు.

# 3

# సమర్పణ కలిగియుండుట వలన కలిగే లాభములు

సమర్పణ కలిగియుండుట వలన కలిగే లాభమేమిటి? ప్రతిఒక్కరు తమకు వీలైన దానిని చేస్తున్నప్పుడు, మరి నేను, మీరు ఎందుకు విభిన్నమైన వారిగా మరియు సమర్పణ గల ప్రజలుగా ఉండాలి? సమర్పణ కలిగియుండుట వలనైన లాభలేమిటి?

## బలము, స్థిరత్వము మరియు నిశ్చయత :

సమర్పణ కలిగియుండుట వలన మన జీవితంలో పొందే బలము, స్థిరత్వము మరియు నిశ్చయత మనము కష్టముల గుండా ప్రయాణించే సమయంలో మనము కదల్చబడకుండునట్లు చేస్తుంది.

**అట్టి మనుష్యుడు ద్విమనస్కుడై, తన మార్గముల యందు అస్థిరుడు" (యాకోబు 1:8)**

మనము విశ్వాసములో ఎలా ప్రార్థించాలో బోధించిన తరువాత ద్విమనస్కుడైన మనిషిని గూర్చి ఒక సామాన్యమైన వాజ్మూలాన్ని చెప్పి యాకోబు తన బోధను ముగిస్తున్నాడు. ద్విమనస్కుడైన మనుష్యుడు అస్థిరుడు మరియు ఆధారపడదగినవాడుకాడు. అయితే దీని వ్యతిరేఖ స్థితికూడా సత్యమే. ఏకమనస్కుడైన మనుష్యుడు – తన 'మనస్సును సిద్ధపరచుకున్న వ్యక్తి', సమర్పించుకున్న వ్యక్తి – స్థిరుడు మరియు కదల్చబడనివాడు.

## ఆశీర్వాదములు :

సమర్పించుకొనిన వ్యక్తి సమర్పించుకొనని వ్యక్తి కంటే అధిక పరిమాణములో మేలులను మరియు ఆశీర్వాదములను సంప్రాప్తించుకొని అనుభవిస్తాడు.

**"నమ్మకమైనవానికి దీవెనలు మెండుగా కలుగును" (సామెతలు 28:20)**

సమర్పించుకొన్నవాడే నమ్మకమైనవాడు. పూర్ణహృదయంతో కూడిన అతని సమర్పణే అతనిని నమ్మకమైన వానిగా చేస్తుంది. ఒక పనిని పూర్ణ హృదయంతో జరిగించు వ్యక్తి సంతోషించునట్లు పూర్ణ హృదయంతో పనిచేయని వ్యక్తి సంతోషించలేడు. నిస్సంకోచంగా, పూర్ణ హృదయంతో పనిచేయు వ్యక్తి నిశ్చయముగా ఉత్తమమైన పనిని జరిగించును కాబట్టి గొప్ప బహుమానమును పొందుకుంటాడు.

భౌతిక దేహమును గూర్చి ఆలోచించండి. శరీరములోని అవయవములన్నీ కలసి ఒక్కటిగా పనిచేయు నిమిత్తం శరీర భాగములన్ని జతపరచబడవలెనని దేవుడు నిర్ణయించాడు. మీ చేయి ఈ రోజు మీ దేహముతో అతుకబడి కొద్ది సమయం తరువాత అలా గాలిలో తేలియాడుతూ రేపటి దినాన్న వేరొకరి దేహముతో జతపరచబడుటను మీరు చూడరు. లేక మీ గుండె ఈ రోజు మీ దేహంలో పనిచేసి అంతట మరుసటి రోజున మరియొకరి దేహంలో పనిచేయుటను చూడరు. దేవుడు ఒకవేళ మన శరీర అవయవములు ఒకదానితో మరియొకటి జతపరచబడక అవి స్వసిద్ధంగా పనిచేయునట్లు తయారు చేసియుంటే, అప్పుడు మన శరీర అవయవాలు – గుండె, ఊపిరితిత్తులు, చేతులు, కన్నులు – ఇవన్నీ అలా గాలిలో తేలియాడుతూ ఉండేవి. అప్పుడప్పుడు ఈ అవయవాలలో కొన్ని కలుసుకొని కొంత పనిచేసి మరలా చెదరిపోతుండేవి. ఇది చాలా నవ్వులాటగా కనిపిస్తుంది, అయితే మన భౌతిక దేహములు అట్టి రీతిగా పనిచేయునట్లు నిర్మింపబడలేదు. ఇందుకు దేవునికి కృతజ్ఞతలు. కొన్ని శరీర అవయవాల మార్పిడిని వైద్య శాస్త్రం అందుబాటులోనికి తెచ్చినప్పటికీ మీ శరీరము యొక్క ప్రతీ అవయవం మీ దేహము యెడలనే 'సమర్పణ' కలిగిఉంటూ మిగిలిన శరీరవయవములతో జతపరచబడి చక్కగా పనిచేయును. మీ శరీరం కలసికట్టుగా పనిచేయగలదు మరియు ఎంతో సాధించగలదు.

క్రీస్తు సామూహిక దేహమందు భాగమైయున్న స్థానిక సంఘమును గూర్చి మన భౌతిక శరీరము ఒక 'సందేశాన్ని' కలిగియుంది. మనము స్థానిక సంఘము గూర్చి ఆలోచించినప్పుడు, ప్రజలు ఒక చర్చి నుండి వేరొక చర్చికి గంతులు వేస్తూ తిరగడం సహజంగానే కనిపిస్తుంది. అయితే ప్రజలు తమ క్రైస్తవ జీవితాన్ని ఈ విధంగా జీవించుటకు దేవుడు నిర్ణయించలేదు. దేవుడు ప్రతీ విశ్వాసి అతడు/ఆమెను ఎక్కడ ఉండుటకు పిలిచాడో ఆ స్థానిక సంఘమునకు అతడు / ఆమె సమర్పించుకోవాలి. దేవుడు మనల్ని ఎక్కడ ఉంచాడో, విశ్వాసులుగా ఆ స్థానిక సంఘమునకు మనము సమర్పించుకోవాలి. ఆ స్థానిక దేహమునకు నమ్మకస్తులుగా ఉన్నప్పుడు మాత్రమే మనము దేహములో ఒక భాగముగా ఉండుటవలన కలిగే సంపూర్ణ ఆశీర్వాదములను అనుభవించగలము. కాని కేవలం అటు ఇటు గెంతులు వేస్తూ తిరిగేవారు ఏమి సాధించలేరు సరికదా, పనులు నెరవేర్చుటలో కూడా వారు సహాయకరంగా ఉండరు.

మనము సమర్పించుకున్నప్పుడు మాత్రమే దీర్ఘకాలిక ఆశీర్వాదములను మరియు మేలులను సంగ్రహిస్తాము. మనలో చాలా మందికి 'ఆదివారపు ఉదయకాల

మనోరంజని' కావాలి అందుకే మనం ఒక సంఘం నుండి వేరొక సంఘాలకు అలా గెంతులు వేస్తూ ఉంటాము. మనకు వినసొంపుగా ఉండే వాటినే పాష్టరుగారు ప్రసంగించాలని కోరుకుంటాము. కాని ఒకవేళ పాష్టరుగారు ప్రభువు వాక్యాన్ని - అంటే మనము వినగోరిన దానికి విభిన్నమైన దానిని ప్రసంగిస్తే – అంతే మన సమర్పణ కిటికి గుండా ఎగిరిపోతుంది. మనం బయటకు దారితీస్తాం. మనము దీర్ఘకాలిక మేలులను మరియు ఆశీర్వాదములను పొందగోరినయెడల, మనము స్థానిక సంఘానికి సమర్పించుకొని, అక్కడ పనిచేయాలి మరియు సేవచేయాలి.

## బహుమానములు

**"తన్ను వెదకువారికి ఫలము దయచేయువాడు" (హెబ్రి11.6)**

మనమాయనను శ్రద్ధతో వెదకాలి. దేవునిని వెదకుటకొరకై ఒక సమర్పణ కలదు. దేవునిని వెదకుటకు మనము సమర్పణ కలిగియున్నామా లేక మనము ఖాళీ సమయం దొరికినప్పుడు మాత్రమే దేవునిని వెదకుచున్నామా? దేవుని వాక్యము చదువుట మరియు ప్రార్థనలో సమయము గడుపుటకు సమర్పణకలిగియున్నామా లేక కేవలం సమయం అనుకూలించినపుడు మాత్రమే దేవునిని వెదకుచున్నామా? తమకు వీలుకలిగినప్పుడే దేవునిని వెదకువారికి కాక దేవునిని శ్రద్ధతో వెదకువారికే ఆయన బహుమానము దయచేయువాడని బైబిలు చెప్పుచున్నది. సమర్పించుకున్న వ్యక్తి తన జీవితంలో దేవుని బహుమానములను అనుభవిస్తాడు.

# అభివృద్ధి

**"నీ అభివృద్ధి అందరికి తేటగా కనబడు నిమిత్తము వీటిని మనస్కరించుము, వీటి యందే సాధకము చేసికొనుము".** (1 తిమోతి 4:15)

సమర్పించుకొనిన వ్యక్తియే అభివృద్ధి సాధించగల వ్యక్తి. పౌలు యవ్వనస్థుడైన తిమోతికి దేవుని పరిచారకుడిగా ఎలా ఉండాలో సూచిస్తున్నాడు. అతడు తిమోతితో, వీటిని అర్థహృదయంతోనో లేక కేవలం వీలుకలిగినప్పుడో పాటించక తనకు బోధింపబడిన సంగతులకు తన్నుతాను పూర్తిగా అప్పగించకొనవలెనని చెప్పెను. అతడు ఆలాగున చేసినప్పుడే అతని అభివృద్ధి, పరిపక్వత, ఎదుగుదల మరియు పురోగాభివృద్ధి అందరికి తేటగా కనబడుతుందని పౌలు చెప్పుచున్నాడు.

అలాగే మన జీవితాలకు కూడా ఈ నియమాన్ని వర్తింపచేసుకొనవచ్చు. దేవుని సేవకులముగా మనము సమర్పణ కలిగియుండాలి, కోతకోయుటకు

సమర్పణ, ఇతర విశ్వాసులకు మాదిరికరముగా ఉండుటకు సమర్పణ మరియు సంఘమును నడిపించే బాధ్యతకు సమర్పణ కలిగియుండాలి. మనము అట్టి విధముగా సమర్పించుకొన్నప్పుడు మన అభివృద్ధి స్పష్టముగా కనబడుతుంది. సమర్పించుకొన్నవాడే అభివృద్ధిని సాధించువాడు. అర్ధహృదయంతో పనిని జరిగించువాడు ఎదుగుదలలేక ఒక్క స్థాయిలోనే నిలచిపోవును. మనల్ని మనం – ఆత్మ, ప్రాణం మరియు దేహాన్ని – మనముందుంచబడిన పని కొరకై పూర్తిగా అప్పగించుకున్నప్పుడే మనము అభివృద్ధిని సాధిస్తాము మరియు ప్రజలు దానిని చూస్తారు.

**సమర్పణ కలిగియుండుట వలన కలిగే లాభములు**

- బలము, స్థిరత్వము మరియు నిశ్చయత
- ఆశీర్వాదములు
- బహుమానములు
- అభివృద్ధి

# 4
# మీరు సమర్పించుకున్నారా?

ఎవరైనా మన సమర్పణ గూర్చి ప్రశ్నిస్తే, బహుశా మనం వెంటనే అవును మేము సమర్పణ కలిగియున్నామని జవాబు ఇవ్వచ్చు. కాని ఈ క్రింది ప్రశ్నలకు జవాబిచ్చుట ద్వారా అది మన సమర్పణ శక్తి యొక్క నిశ్చయతను మనము గ్రహించే అవకాశాన్ని ఇస్తుంది.

- ➢ మనము సమర్పణ గల ప్రజలమా లేక వీలును బట్టి జీవిస్తున్న ప్రజలమా?
- ➢ ఏది సరియైనదో దానిని చేయుటకే మనం సమర్పించుకొన్నామా? మనము నీతికి సమర్పించుకున్నామా? అన్ని సమయాలలో, అన్ని స్థలాలలో మరియు అన్ని సందర్భాలలో సరియైన దానిని చేయుటకు సమర్పించుకున్నామా లేక వీలును బట్టి మన మాటను మార్చివేస్తూ రాజీపడుతున్నామా?
- ➢ మనము ప్రభువైన యేసు క్రీస్తుకు, స్థానిక సంఘమునకు మరియు క్రీస్తు దేహమునకు సమర్పించుకున్నామా?
- ➢ మన జీవిత భాగస్వామికి, దాంపత్యానికి మరియు కుటుంబానికి మనము సమర్పించుకున్నామా? బ్రతుకు బాటలోని 'ఎత్తుపల్లాలన్నిటిలోను' మన జీవిత భాగస్వామిని ప్రేమిస్తామా?
- ➢ మనము ఇచ్చిన వాగ్దానమునకు సమర్పించుకున్నామా?
- ➢ మన ఉద్యోగానికి, పై అధికారికి, సహ ఉద్యోగులకు మరియు మన స్నేహితుల పట్ల సమర్పణ కలిగియున్నామా?
- ➢ దేవునితో సమయాన్ని గడుపుటకు మనము సమర్పించుకున్నామా?

యేసుక్రీస్తు యెడల మన సమర్పణ ఎంత లోతైనది? "మీరు నా నిమిత్తము అందరిచేత ద్వేషింపబడుదురు; అంతము వరకు సహించినవాడు రక్షింపబడును" (మత్తయి 10-22) అని ప్రభువైన యేసు చెప్పెను. మనకు వీలుగా సులభంగా ఉన్నప్పుడు మాత్రమే యేసుక్రీస్తుకు సమర్పించుకొనుచున్నామా? లేక ప్రజలు మనల్ని ద్వేషించినప్పటికీ, అంతము వరకు ఆయనను వెంబడించుటకు సమర్పించుకున్నామా? యేసు క్రీస్తు యెడల మన సమర్పణ యొక్క లోతు ఎంత?

మన స్థానిక సంఘము పట్ల మన సమర్పణ ఏమిటి? చక్కని సంగీతం, మంచి ప్రసంగాలు మరియు అంతా చక్కగా సజావుగా సాగిపోతున్నప్పుడు మాత్రమే మనము

స్థానిక సంఘము పట్ల సమర్పణ కలిగియున్నామా లేక సంఘం కొంత సుడిగాలి వాతావరణం గుండా ప్రయాణిస్తున్నప్పటికీ మనము దాని పట్ల సమర్పణ కలిగియున్నామా? ఆ సంఘం వెంబడే ఉంటామా? లేక మరొక సంఘాన్ని ఆశ్రయిస్తామా?

ఆల్ ప్యీపుల్స్ చర్చిలో, మేము బయటకు వెళ్లి యేసు క్రీస్తు యొక్క సువార్తను ప్రకటించుటకు సమర్పించుకున్నాము. మేము యేసుని గూర్చి ప్రకటించుట కొరకు బయటకు వెళ్లినప్పుడు ప్రజల కను దృష్టి మా మీద తప్పనిసరిగా పడుతుంది. మేము హింసను ఎదుర్కొనవచ్చు. స్థానిక సంఘం హింసింపబడుచున్నప్పుడు మనము సంఘములో నిలచియుంటామా లేక మనం ఇంకెక్కడికైనా వెళ్ళిపోతామా? లేక " ప్రభువా, నేను ఈ దేహము నందు ఒక భాగమని నమ్ముచున్నాను, ఈ దేహము హింసంపబడినను నేను సమర్పణ గలిగి యుండి మార్గములో ఎదురయ్యే ఎట్టివాటినైనను ఎదుర్కొంటాను" అని మనము చెపుతామా? మీరొక వేళ అంతా చక్కగా మరియు సజావుగా సాగిపోతూ, ఎన్నడు హింసింపబడకుండా ఉండే స్థానిక దేహము (సంఘము) కొరకు మీరు ఎదురుచూస్తున్నట్లయిన ఆల్ ప్యీపుల్స్ చర్చ్ మీకు తగిన స్థలం కాదు. కాని సిగ్గుపడకుండా యేసుని ప్రకటించుచు మరియు అలా చేయుట బట్టి హింసింపబడబోయే సంఘము కొరకు మరియు యేసు క్రీస్తు నామము కొరకు శ్రమలను అనుభవించే సంఘము కొరకు మీరు ఎదురు చూస్తున్నట్లయితే, అంతట ఆల్ ప్యీపుల్స్ చర్చికి మీరు ఆహ్వానితులే !

మనము వెళ్లి సువార్త ప్రకటించి ప్రజలను తన ఆశ్చర్యమైన వెలుగులోనికి తీసుకొని రావలెనని దేవుడు మనకు ఆజ్ఞాపించెను. మనము దానిని చేయుటకు బయటకు వెళ్లినప్పుడు, అపవాది చేతులు ముడుచుకొని కూర్చోదు. ఏమైనను, స్థానిక దేహములోని ఒక భాగముగా హింసను సహించి, ఆ హింస నుండి బలముతో బయటకు వచ్చుటకు మనము సిద్ధంగా ఉండాలి. అది మన సమర్పణ కావాలి. ఒక దేహముగా దేవుడు మనకిచ్చిన దర్శనముకు మనము సమర్పించుకోవాలి.

మన స్థానిక దేహమందలి ఇతర సభ్యుల పట్ల మనము సమర్పణ కలిగియున్నామా? ఒకరికొకరు జాగ్రత్త వహిస్తున్నామా? ఒకరినొకరము ప్రేమిస్తున్నామా?

మన పట్టణమందున్న క్రీస్తు దేహమునకు మనము సమర్పించుకున్నామా? మన పట్టణమందున్న సంఘములకు మరియు దేవుడు లేవనెత్తిన పాష్టర్లు/

పరిచారకులకు మనము సమర్పించుకొన్నట్లయితే, వారిని గూర్చి చెడ్డగా మాట్లాడుటకు మనం జంకుతాము. మనమెల్లప్పుడు వారి యోగక్షేమాలనే కోరతాము. ఒకవేళ ఎవరైనా పడిపోయినా, తొట్రిల్లిన లేక పొరపాట్లు చేసినప్పటికీ మనము వారిని గూర్చి ప్రార్థిస్తామే తప్ప క్రిందకు అణగద్రొక్కము.

మన జీవితముల కొరకైన దేవుని పిలుపు, కలలు మరియు దర్శనాలకు మనము సమర్పించుకున్నామా? "కాగా నా ప్రియ సహోదరులారా, మీ ప్రయాసము ప్రభువు నందు వ్యర్థము కాదని యెరిగి, స్థిరులును, కదలనివారును, ప్రభువు కార్యాభివృద్ధియందు ఎప్పటికిని ఆసక్తులునై యుండుడి" (1కొరింథీ 15:58) అని బైబిల్ మనకు చెప్పుచున్నది. ప్రభువునందు మీ ప్రయాసం వ్యర్థము కాదని మీకు తెలుసు కాబట్టి ఎల్లప్పుడు ప్రభువు యొక్క పనికి సమర్పించుకొనుడి.

**నీ క్రియలను నేనెరుగుదును, నీవు చల్లగానైనను, వెచ్చగానైనను లేవు; నీవు చల్లగానైనను, వెచ్చగానైనను ఉండిన మేలు. నీవు వెచ్చగానైనను, చల్లగానైనను ఉండక, నులివెచ్చగా ఉన్నావు గనుక నేను నిన్ను నా నోటనుండి ఉమ్మివేయ నుద్దేశించుచున్నాను" (ప్రకటన 3:15,16)**

మనకు ఉడికే నెత్తురులాంటి సమర్పణ కావాలి. యేసు యెడల మన సమర్పణ నులివెచ్చగా ఉండి, ఏదో 'కొన్ని విషయాలు' జరిగిస్తే సరిపోదు. మనము యేసుకై కలిగియున్న ఉడికే నెత్తురులాంటి సమర్పణలోనుండి మనం ప్రణాళికా కార్యాలు జన్మించనట్లయితే అవి నిరుపయోగమైనవే. మనము వెచ్చగా లేక చల్లగా ఉండుట కొరకు ఒక నిర్ణయం తీసుకోవాలి.

అంత్యదినాలలో అనేకుల ప్రేమ చల్లారునని ప్రభువైన యేసుక్రీస్తు మనల్ని హెచ్చరించెను. "అక్రమము విస్తరించుటచేత అనేకుల ప్రేమ చల్లారును. అంతము వరకు సహించినవాడెవడో వాడే రక్షింపబడును" (మత్తయి 24:12,13). యేసుక్రీస్తు యెడల మీ సమర్పణ అంతము వరకు సహించుటకు మిమ్మల్ని సమర్థుల్ని చేస్తుంది.

సమర్పించుకొనే గడియ ఇదే, ఇప్పుడే !

- మనకు ఉడికే నెత్తురులాంటి సమర్పణ కావాలి.
- యేసు యెడల మన సమర్పణ నులివెచ్చగా ఉండి, ఏవో 'కొన్ని విషయాలు' జరిగిస్తే సరిపోదు.
- మన ప్రణాళికా కార్యాలు యేసుకై కలిగియున్న ఉడికే నెత్తురులాంటి సమర్పణలోనుండి జన్మించనట్లయితే, అవి నిరుపయోగమైనవే.

# ఆల్ పీపుల్స్ చర్చ్ గురించి

బెంగుళూరు పట్టణానికి ఉప్పుగాను మరియు వెలుగుగాను ఉండాలని మరియు భారత దేశానికి మరియు ఇతర దేశాలకు దేవుని స్వరముగా ఉండాలనునది ఆల్ పీపుల్స్ చర్చ్ యొక్క దర్శనం.

ఇది మీకు మేమందిస్తున్న ఒక బహుమానం! ఇది ఉచితం!

ఈ పుస్తకాన్ని చదువుట ద్వారా మీరు ఆశీర్వదింపబడ్డారని మేము నమ్ముచున్నాము.

మీ వలె కొన్ని వేలమందికి ఈ పుస్తకాలు ఉచితముగా పంచబడ్డాయి. దేవుని వాక్యమును అనేకులతో పంచుకొనుటకు గాను, మీరు ఆర్థికంగా సహాయపడి మాతో భాగస్థులు కావలెనని ఆశించుచున్నాము. క్రమముగా మీరు ఇచ్చే ఆర్థిక సహకారము ఇతరులకు దేవుని వాక్యాన్ని అందజేయుటకు దోహదపడుతుంది. ప్రభువు మిమ్ముును నడిపించిన ప్రకారము ఆల్ పీపుల్స్ చర్చ్‌తో భాగస్వాములు అవ్వండి. మీరు మీ ఆర్థిక సహాయాన్ని చెక్కు/డిమాండు డ్రాఫ్ట్/ మనియార్డరు ద్వారా "All Peoples Church, Bangalore" పేరుతో పంపగలరు.

మీరు మాకు లెటర్ వ్రాసేటప్పుడు ఇతర ప్రచురణలను కొరకు అడుగగలరు. మీ అభిప్రాయములు, ప్రార్థన అవసరతలతో పాటు ఈ పుస్తకం మీకు ఏలా సహాయపడిందో కూడా తెలియపరచండి. ఈ క్రింది చిరునామా ద్వారా మాతో సంప్రదించగలరు :


ALL PEOPLES CHURCH,
370, 11th Cross, 2nd Block,
R.T. Nagar, Bangalore-560 032
Karnataka, INDIA.

Phone : 91-80 2354 4328
Email: contact@apcwo.org.
Website: www.apcwo.org